# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam No. 4-07**

Editor : **P.S.R. Sarma**
Associate Editors :
**R. Krishna Murthy, J. Narayana Murthy**

## CONTENTS

**మాస్టర్ యం.బి.యస్. శతాబ్దిస్మారిక విడుదల**

హార్దిక ఆహ్వానము ........................................ 3

యోగ థియరి–నోట్స్, వెలగపూడి సుబ్బారావుగారు ........ 3

సాధన, జె.నారాయణమూర్తి ................................ 12

మేకాల్ సమావేశములు .................................... 17

యోగమిత్రుడు ఎన్.బి.వి.రామమూర్తి అస్తమయం ....... 20

సత్యయోగ సాధనలో శ్రీ నాగలింగం శివకుమార్ షష్ఠిపూర్తి.. 22

"M" Course Practice at Anantapuram Centre .... 25

M.T.A. Letters .................................................. 26

2007 సాధారణ సభ్యులు .................................. 32

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**
5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**
Phone : 08645 - 273740, Cell : 9849530824



C.V.V. (July).p65    Shreesai Graphics    Finals    1

## EDITORIAL

మాస్టర్ సి.వి.వి.గారి స్వహస్త లిఖిత సాహిత్యాన్ని ముందు తరాలవారికి అందించడానికిగాను ఏమి చేయడమా అని ఆలోచించే సమయంలో శ్రీ వేటూరి ఆనందమూర్తిగారి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్చీవ్స్ డిపార్టు వారు ముందుకు వచ్చి ఫిలిమ్ తీసి వారి వద్దనే నిలువ చేయడము జరిగింది. అది ఒక రిసర్చి స్కాలర్స్‌కు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిసింది. ఎలక్ట్రానిక్ మీడియాలో భద్రపరిస్తే బాగుంటుందనుకొంటున్న సమయంలో చిత్తూరు యోగమిత్రులు శ్రీ డి.మధుమూర్తిగారు, శ్రీ జి. రవిగారు, శ్రీ పి.కృష్ణమోహనరెడ్డి గారు ముందుకు వచ్చి అనేక వ్యయ ప్రయాసల కోర్చి మాస్టరుగారి సాహిత్యాన్ని అంతటిని ఎలక్ట్రానిక్ మీడియాలో భద్రపరిచారు. వారికి, శ్రీ ఆనందమూర్తి గారికి ఇందుమూలముగా కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాము.

– ఎడిటరు

## మాస్టర్ యం.బి.యస్. శతాబ్ది స్మారిక విడుదల

### హార్దిక ఆహ్వానము

పిడుగురాళ్ళ యోగస్కూలులో మాస్టర్ సి.వి.వి. గారి జన్మదిన సందర్భముగా, ఆగష్టు 28, 29 తేదీలలో యోగ కాన్ఫరెన్స్ జరుగును. 28వ తేదీన, ఈ యోగస్కూలు స్థాపకులు కీ॥శే॥ మారెళ్ల బసవశేషగిరిరావుగారి జ్ఞాపకార్థము 'మాస్టర్ యం.బి.యస్. శతాబ్ది స్మారిక' అనే ప్రత్యేక సంచిక విడుదల చేయబడును. వారు జన్మించి 1907 డిశంబరు నాటికి, నూరు సంవత్సరములు పూర్తియగును. ఈ విశిష్ట యోగ ప్రార్థనా సమావేశములలో పాల్గొనవలసినదిగా, యోగ సాధకులందరిని ఇందుమూలముగా ఆహ్వానించుచున్నాము.

సెక్రటరి

సత్యయోగ సాధక మండలి

పిడుగురాళ్ల.

### యోగ థియరి - నోట్స్

యోగ స్కూలు, ఒంగోలు.

**వి.ఎస్. (వెలగపూడి సుబ్బారావుగారు - మీడియం నెం. 727) గారి ఉపన్యాసము**

**ది. 25-8-32**

**పదార్థము - మనస్సు**

పదార్థము ఈ క్రింది విధముగా పరిణామము చెందినది. 1) ఖనిజ పదార్థము, 2) వృక్షజాలము, 3) జంతువర్గము, 4) మానవ



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 2

వర్గము. మానవజాతి పోరాట స్థితిలో నున్నది. ప్రాణులకు మరణ మనునది సామాన్య ధర్మమైయున్నది.

ప్రారంభంలో ఆదిసంకల్పమే మైయుండును? ఆదికు ముందు అంతా పరబ్రహ్మస్థితి. నామరూప గుణరహితమైన అనంతము. అట్టి స్థితిలో ఏదో ఒకచోట ఏదో ఒక కారణము వలన ఒక అలజడి (Disturbance) బయలుదేరింది. దానితో శక్తి ప్రాదుర్భావము జరిగింది. ఆ శక్తికి చలనము కలిగింది. ఫలితంగా కాంతి శబ్ద మేర్పడినవి. చలనము కలిగింది అనగానే ఆకాశము ఏర్పడినదని భావించాలి. నిశ్చలమైన నీటిలో ఒక రాయి విసరినపుడు, రాయి పడిన చోట, ఒకదాని తరువాత ఒకటి గుండ్రముగా అలలు ఏర్పడి ఎట్లు తరంగ వ్యాప్తి జరుగునో, అదేవిధంగా ఆకాశము ఏర్పడింది. సృష్టి కూడా ఇలానే మొదలయింది. ఈ రకమైన అలజడి, ప్రథమ కేంద్రము నుండి నిర్విరామంగా జరుగనారంభించింది. ఇట్లే చలన తరంగములు (ripples) వెంట వెంట వ్యాప్తి చెందినవి. కేంద్రము నుండి శక్తి కూడ నిర్విరామంగా ప్రసారము కావటం సాగింది. పురోగమనము / అభివృద్ధి అనేది కేంద్రమ వద్ద ఏర్పడిన అలజడి (కల్లోలము) వలననే జరిగింది. ఖనిజ, వృక్ష, జంతు, మానవవర్గము లిట్లేర్పడినవే! తెలివి (జ్ఞానము) కేంద్రము నుండి విస్తరించి, చివరగా సృష్టింపబడిన మానవవర్గము వరకు అందుచున్నవి. కేంద్రములో (ఆదిలో) అనంత జ్ఞానమున్నను, అది సృష్టిలోని వర్గములకు కొంచెము కొంచెముగానే, అంచలంచలుగ ఇవ్వబడుచున్నది. ఉదా॥

రాక్షసవవర్గము హింసాప్రవృత్తి ......అనాగరికులు - పగ ప్రతీకారము దైవము - ప్రేమ.

## మెమరి - మెమొరాండము

(జ్ఞానము (ప్రజ్ఞ) - ప్రజ్ఞా పరిధి - స్మృతి - స్మృతి విస్తరణ క్షేత్రము మానవుని ప్రజ్ఞాపరిధి $360^0$. అణువు వృత్త పరిధిలో ప్రయాణించును. పదార్థము తాను గడించిన అనుభవమును తనలో దాచి ఉంచుకొనలేదు. యాటం (అణువు)లో మాత్రము అది నిక్షిప్తమై యుండును. సౌర మండలములో అధికమైన శక్తి ఉన్నది. అత్యున్నతమైన సౌరశక్తి, కామెట్ ద్వారా విడుదలయగును. నూతన సృష్టికి ఇదే ఆధారము.

సృష్టి దైవము నుండి బాహ్యమునకు ప్రకటింపబడిన స్థానికశక్తి (Potential Energy). దైవ స్వరూపము తాను స్వయముగా అనుభవించుటకు అవకాశము లేదు. బ్రహ్మము / దైవము అనంతజ్ఞాన కేంద్రమయితే సృష్టి అనేది ఆ శక్తి యొక్క బాహ్య అనుభవ ప్రకటన. ఆదిలో కలుగుచున్న ఒక్కొక్క తరంగము, ఒక్కొక్క వర్గమును విశేష జ్ఞానమును సృష్టించుచున్నవి. మరణ రాహిత్యము, ఆనంద అనుభవము అనునవి కూడ ఇట్లే లభింపగలవు. ఆ తరువాత అమలు జరుగునది మరియొక సంకల్పము. మరణరాహిత్య స్థితి ఏర్పడిన తరువాత సృష్టి అంతమగునని కాని పరిణామ ప్రక్రియ ఆగిపోవునని, కాని అనుకొనరాదు. ఆది సంకల్పము (view) ఒక దాని తరువాత మరియొకటి అమలు జరుగుచునే యుండును.



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 3

ప్రస్తుతము అమలగుచున్న ఆది సంకల్పము సృష్టిలో మరణ రాహిత్య స్థితి, ఏ కోరికలు లేని స్థితిని కల్పించుటయే. కనుక పరిణామ క్రమములో (Evolution) మరణమును జయించిన తరువాత మరియొక దివ్యసృష్టికి ఆస్కారమున్నది. ప్రస్తుత బ్రహ్మ సంకల్పము, మరణము అనేది లేకుండ చేయటమే.

శాస్త్రజ్ఞులు అనేక నూతన విషయములను కనుక్కుంటున్నారు. పరిణామ పురోగతిలో ప్రకృతి రహస్యములు వారిలో నుండి వారి ద్వారా ఆవిష్కరింపబడుచున్నవన్నమాట. ప్రకృతి కరుణించినపుడే వారు నూతన విషయములను పరిశోధించ కలుగుచున్నారు. మానవ హృదయ స్థితి (పొజిషన్)లో మార్పులు జరుగునని, నిరంతర ప్రాణశక్తి ప్రవాహము వలన మానవుడు శాశ్వతుడు అగుననే విషయములు ప్రస్తుతము అసాధ్యముగా కనపడినను, రాబోవు కాలములో ఇది సాధ్యమని శాస్త్రజ్ఞులే నిర్ణయించే స్థితికి రాగలరు. ప్రాణశక్తిని గురించి మరణరాహిత్యాన్ని గురించి ముందుగా తెలిసికొన్నది మాస్టరుగారే. ఈ విషయములో శాస్త్రజ్ఞులు పరిశోధించి, తెలిసికొను విషయములు ముందుగానే మాస్టర్‌గారికి ఆధ్యాత్మికముగా తెలియచేయబడినవి. ఆత్మ (spirit) పదార్థము (Matter) అనే ఈ రెండు భిన్నములు కావు. నిజానికి ఈ రెంటిలోని సారాంశమొక్కటే. ఐతే పదార్థము ఘనీభవించిన స్థితి. పదార్థము మొదటి తరంగము (wane) ద్వారా ఏర్పడిన ఘనపదార్థము. రెండవ తరంగము మూలంగా ఏర్పడినది ఆత్మతత్వము లేక ఆత్మ పదార్థము (spirit). ఈ రెండును మౌలికంగా

ఒకటేనని గుర్తించటమెలా? ఘన పదార్ధమును పరిశోధించి, దానిని ఆత్మయొక్క స్థితికి (లెవెల్‌కు) ఉద్ధరించినపుడు ఈ రెంటియొక్క నిజతత్వము ఒకటేనని గుర్తింపకలము. అనగా పరిమితి కల పదార్ధమును అనంత తత్వముతో (Infinite) సమానముగా ఎదుగునట్లు చేయవలెను.

సర్వజ్ఞత్వమంటే ఏమిటి? అన్ని తెలిసిన వ్యక్తి, అద్భుతాలు చేయడు. చేయలేడు. దేవతలు విష్ణుమూర్తిని, రావణాసురుని దుర్మార్గములనుండి తమ్ము కాపాడమని ప్రార్ధించినపుడు, అప్పటికప్పుడు తానేమి చేయఁజాలనని, కొంతకాలము వేచియుండాలని, వాని కర్మఫలము అనుభవించటానికి ఇంకా కొంత కాలము పట్టునని, చెప్పి ఓదార్చి పంపివేశారు. సర్వశక్తిమంతుడంటే ఏదైనా చేయగల సామర్థ్యము కలవాడని అర్థము. రావణాసురుని సంహరించాలంటే సర్వశక్తిమంతుడైన విష్ణుమూర్తి కూడ రావణుని మాదిరిగా భూలోకంలో అవతరించవలసి వచ్చింది. భగవంతుడు మానవరూపంలో జన్మించినపుడు, ఆ స్థితిలో సర్వశక్తి వంతుడని అనుకోరాదు. అప్పుడు పరిమితులు గల మానవుడే. అందువలననే శ్రీరాముడు అనేక కష్టములు అనుభవించవలసి వచ్చింది. (మాస్టర్ గారి విషయంలో కూడ ఇలాగే జరిగింది.)

## పూర్ణ ప్రాణ - క్రియాశీలత్వము

## (Full Prana line - Activity in Level)

ఆహా ఇంతవరకు వచ్చినాడు. ఇంత శక్తితో ఉన్నాడు అని అనుకొనే క్షేత్రము. "తృప్తిస్థానము" ఎప్పటికప్పుడే కన్సొలేషన్ (తృప్తి)



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 4

యాక్టివిటి లెవెల్ పూర్ణ ప్రాణతో యాక్టు చెయ్యదు. పరిమిత ప్రాణ మాత్రమే పనిచేయును. కేంద్రములో మాత్రము పూర్ణ ప్రాణ లెవెల్ వర్కు చేయును. పరిధి వద్ద పరిమితులకు లోబడి పనిచేయును. యోగము ద్వారా కేంద్రము వద్ద పనిచేయుచున్న పూర్ణప్రాణ యాక్టివిటిని పరిధికి తీసికొని రావలెను. దీనిని ఒక విధంగా పరిధి కేంద్రమును చేరుట అనవచ్చును. సెంటర్ యాక్టివిటి కేంద్రము నుండి పరిధికి ప్రసరించినపుడు, ఏర్పడునది. చాపమే కాని కోణము కాదు. మనము కొలిచేది చాపమునే, ఒక చాపము వృత్తకేంద్రము వద్ద ఏర్పరచునది కూడ ఖచ్చితమైన కోణము కాదు. ఎందుకనగా మనము కేంద్రము అని అనుకొనునది నిజమైన కేంద్రము కాదు. అసలు కేంద్రము దాని అంతర్భాగమున నుండి ఏ కొలతలు లేని బిందువుగా ఉంటుంది. ఈ రకంగా ఆలోచించినపుడు కేంద్రము వద్ద ఏర్పడు $90^0$ డిగ్రీల కోణము, కూడ సరియైన కొలత కాదు. నిజమైన లంబకోణము నిజమైన కేంద్రము వద్దనే ఏర్పడును. అది 90 డిగ్రీలు కాక 100 డిగ్రీలుండును. కనుక సెంటర్ యాక్టివిటి $100^0$ డిగ్రీల వద్దనే పనిచేయునని గ్రహింపవలెను. అచటినుండి కొంత దూరము తరువాతనే ఆ కోణము లంబకోణమగును. అప్పుడు సెంటర్ యాక్టివిటి $360^0$ డిగ్రీల లెవెల్‌లో కాక $4 \times 100^0 = 400^0$ డిగ్రీల లెవెల్‌లో పనిచేయవలెను. వృత్తమంతటి సాంద్రత సమానముగా నుండును. అది ఎట్టి ఒత్తిడికి లోనుకాదు. దానిని తొలచిపోవలసినదే కాని ఖండించి కాదు. గోళమునకు పైన, క్రింద

అనుభావన సాపేక్షమే (Relative). ఒక చదరములో నాల్గు లంబకోణములు, నాల్గు కోణ బిందువులుండును. అందువలన భుజముల మీద ఒత్తిడి శక్తి ఏర్పడినపుడు, ఫలితము కనబడును.

......

సృష్టి యంతయు గోళాకారములో జరుగుచున్నందున మానవుడు కూడ అదే ఆకారము కలిగియున్నాడని భావించుట సమంజసము. మానవునిలో సుషుమ్న నాడి ఉన్నట్లే. విశ్వములో కూడ అభేద్యమైన గోడ (Adamantine Wall) ఉన్నది. ఇనుపగోడ లాంటి ఈ అవరోధమునకు ఆవలవైపున యాక్టివిటి లేదు. ఈ వైపు వారికి ఈ గోడ అడ్డము. ఇదే విధంగా మానవునిలో కూడ సుషుమ్నకు ముందు భాగమైన గోళాకారమును మాత్రమే చూడ కలము కాని వెనుక అర్ధగోళాకారమును చూడలేము మరియు సుషుమ్న లేక వెన్నెముకను తొలచుట సాధ్యము కాదు. ఒక బిందువు చలించినపుడు ఆకాశము (space) అనేది ఏర్పడును. ఆకాశము ఏర్పడగానే అక్కడ యాక్టివిటి / చైతన్యము ఉండి తీరును. బిందువు చరించుచున్నంతవరకు ఆకాశము పెరుగుచునే యుండును. అనంతములో ఆకాశము లేదు.అది ఏ కొలతలకు అందని స్థితి. కనుకనే ఆకాశముండదు అనంతము కాక అంతము (పరిమితులు కలచోట) మనము కొలవవచ్చును. అంటే ఎక్కడ కొలమానము సాధ్యమగునో అక్కడ ఆకాశము (స్పేస్) ఉండును. ప్రతి స్టేజిలోను కేంద్రము చేరాలనే ప్రయత్నములో ఏదో ఒకచోట ఇక ముందుకు



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 5

సాగలేని స్థితిలో నిరుత్సాహము (discouragement) ఏర్పడును. 0.0.0–0–(కె$_1$, కె$_2$, కె$_3$)లను మనము ఏకకేంద్ర వృత్తములుగా చూపవచ్చును. మన ప్రయత్నమంతయు కేంద్రమును చేరవలసి ననియే!



***ఏకకేంద్ర వృత్తములు***

ఇంతవరకు జరిగిన సృష్టిలో మూడున్నర బ్రహ్మాండములను లేక కుండలినులను వేరువేరు వృత్తములుగా ఒకదాని క్రింద ఒకటి గీచి అర్థము చేసికొనరాదు. ఆ వృత్తములు వేరుగానున్నను వేరువేరు కేంద్రములు కలిగి యుండక, ఒకే కేంద్రము చుట్టు పొరలుపొరలుగా నున్నవని భావించవలెను. మనము కేంద్రమును చేరుటకు ప్రయత్నించుచున్నాము.

(ఒకటి) 'త్రిమూర్తి' (ట్రినిటి) అనునది. ఏకము (ఒకటి)గానే గ్రహించాలి. ఏకత్వమనగా ఏకకేంద్రము కలిగియుండుట. కేంద్రమును (భ్రమ) చేరుట అనునది మనకు మాదిరిగానే ట్రిపుల్‌కు కూడ అసాధ్యమే. 'ట్రినిటి' కేంద్ర సహాయమును అర్థించినపుడెల్లా, అది "ప్రస్తుతము నేను ఏమియును చేయలేను ; కాని మానవ

రూపములో భూమిపై అవతరించినపుడు నీకు సహాయము చేయగలను" అనటం జరిగింది. హయ్యర్ లెవెల్స్‌లో యాక్టివిటి (చైతన్య క్రియలు) కి ఆస్కారము లేదు కనుక సెంటర్ కూడ తాను ఏదైన కార్యము నిర్వహించ వలెననిన, విధిగా పైనుండి క్రింది లెవెల్స్‌కు (యాక్టివిటి లెవెల్స్‌కు) దిగిరావలసినదే. ట్రిపుల్‌ను ఆవుగా భావిస్తే, హయ్యర్ లెవెల్‌లో దానికి గడ్డి దొరకదు. (క్రియలు - అనుభూతి - అనునవి అక్కడ సాధ్యము కాదు) కనుక నెమరు వేసికొని తృప్తి చెందవలసినదే. గడ్డి తిని ఆనందించవలెనంటే ట్రిపుల్ అనే గోవు కూడా భూమి పైకిరా వలసినదే. మన వైదిక సాంప్రదాయము ప్రకారము జీవుడు భూమిపై తాను చేసిన కర్మఫలములను పైలోకములలో అనుభవించినా, మళ్లీ మళ్లీ జన్మించటాన్ని తప్పించుకోలేడు. కర్మశేషమున్నంతవరకు ఇలా జరుగవలసినదే. సాంకేతికంగా చెప్పాలంటే ఏ కొంచెము స్థానికశక్తి (Potential Energy) మిగిలినా అది చలనశక్తిగా (Kinetic Energy) మారవలసినదే.

ఏదైనా క్రియాకలాపము జరగాలంటే అది జరుగవలసిన క్షేత్రము (కార్యరంగము) భూమియే. అందుచే వారు భూమిపై అవతరించి, మానవ రూపము తీసికొంటేనే భూమిపై ఏదైనా సాధించగలరు. మన యోగము విషయములో కూడ ఈ సూత్రము వర్తిస్తుంది.



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 6

# సాధన

(Contd from No. 2 - 07)

*- J. Narayana Murthy*

**సిస్టం ఎట్లా పనిచేస్తుంది? :** ఒక సిస్టమ్ ఒక స్ప్రింగ్‌లాగా 10 హిడెన్స్‌లతో 10 గ్రేడ్‌లు గల ఫోర్సులు, ప్రతి ఫోర్సు దాని హిడెన్స్ నందు మునిగి మరల పైకి లేచుచు తన చుట్టూ తాను తిరుగుచు ఒక వృత్తాకారమును పొందును. అట్లే దానిపైన ఆ పై గ్రేడు ఫోర్సు దాని తరువాత హిడెన్సు నుండి మొదలగును. అది కూడా తనచుట్టూ తాను తిరుగును. ఆ విధముగా 10 ఫోర్సులు కలిసి ఒక సిస్టమ్‌గా ఉన్నవి. దాని హయ్యస్ట్ ఫోర్సు ఒక డెసిమల్ డాట్ నుండి మొదలై దాని క్రింది ఫోర్సులు సెంటర్‌లుగా హిడెన్స్ నందు ఉన్నవి.

బొమ్మ

(ప్రక్క పేజిలో ఉండినది)

ఒక హిడెన్స్ నుండి దానిపై హిడెన్స్‌కు డైరెక్టుగా వెర్టికల్ కనెక్షన్ లేదు. ఒకదాని నుండి మరియొక దానికి సైడ్‌వేస్ యాక్షన్ మాత్రము కలదు. అందువలన హయ్యర్ లెవల్ ఫోర్సుకు ప్రకంపనలు పూర్తి సామర్థ్యముతో క్రిందకు రాలేవు. హయ్యర్ లెవల్‌లో ఇచ్చిన ఇంపాక్టు సైడ్‌వేస్ యాక్షన్ వలన వర్కింగు తక్కువగా గమనించబడును. మనము మన సాధన క్రమములో డైరెక్టు వెర్టికల్ కనెక్షన్ అన్ని హిడెన్స్‌ల మధ్య ఏర్పాటు చేయవలసి యున్నది. ఈ విధమైన వెర్టికల్






C.V.V. (July).p65 Shreesai Graphics Finals 7

కనెక్షన్ పూర్తి అయినట్లయితే సిస్టమ్‌లో మెమరీ ఇచ్చిన ప్రకంపనములను యథాతథముగా అన్ని కోశముల అంచుల వరకు తీసుకొని రాగల వీలు కలుగును. అప్పుడు మాత్రమే మెమరీ ప్రకంపనల ద్వారా సిస్టమ్‌ను పూర్తి మలినరహిత స్థితికి తీసుకొని రాగలము.

**వర్కింగ్ ప్రాసెస్ అంటే ఏమిటి?**

ప్రతి సాధకుడు తనలో వర్కింగ్ జరుగుచున్నది అని చెప్తూ ఉంటారు. ఈ వర్కింగ్ అంటే ఏమిటి?

సాధన సమయములో వర్కింగ్ అంటే సిస్టమ్‌లో జరిగే క్రియ - ప్రతిక్రియల వలన జరుగు క్షాళనా కార్యక్రమము.

ఈ వర్కింగ్‌లో జరిగే ప్రక్షాళన పద్ధతులలో కొన్ని ఈ క్రింది విధముగా ఉంటాయి.

**1) Throwing :** సిస్టమ్ తనకు వెలుపగల వాటిని ఉచ్ఛ్వాస ద్వారా గ్రహించును. తనలోని తనకు అక్కరలేని పదార్థములను నిశ్వాస ద్వారా నెట్టివేయును. నిశ్వాస ద్వారా తన నుండి బయటకు వచ్చిన పదార్థమును మరల ఉచ్ఛ్వాస ద్వారా గ్రహించదు. ఈ విధముగా నెట్టి వేయుటను త్రోయింగ్ అంటారు.

**2) Sideways :** సిస్టమ్ తనలో గల తనకు అక్కరలేని వ్యర్థ పదార్థములను చెమట ద్వారా గాని, శబ్దము ద్వారా గాని, చూపు ద్వారా గాని, ఆవులింతల ద్వారా గాని, త్రేనుపుల ద్వారా గాని, తుమ్ముల ద్వారా కాని, జలుబు ద్వారా కాని కళ్ళవెంట నీరుగాని బయటకు నెట్టివేయుట.

**3) Solvedoes :** సాల్వ్ డజ్ : సిస్టమ్‌లోగల వ్యర్థ పదార్థమును ఒక లోపము లేక న్యూనత ద్వారా నెట్టివేయుట.

**4) Dropping :** పురీషనాళము ద్వారా గాని, మూత్రనాళము ద్వారా గాని వ్యర్థ పదార్థమును నెట్టివేయుట. హయ్యర్ లెవల్‌లో కుండలినియే ఈ రెండు పనులను చేయును. హయ్యర్ లెవల్‌లో కుండలిని ఈ పని చేయునప్పుడు రెక్టమ్ అని సంభోదించినారు.

**5) By Verticle Action :** పిట్యుటరీ హయ్యర్ లెవల్ నుండి అక్కడి ఎయిర్‌ను గాని గ్యాస్‌ను గాని వెర్టికల్‌గా తీసుకొని హారిజాంటల్‌గా తను ఉన్న లెవల్‌కు విసురును. ఆ విధముగా హయ్యర్ లెవల్ ప్రక్షాళన జరుగుతుంది.

**6) Realising and Revealising :** హయ్యర్ లెవల్‌లో ఉన్న విషయములను క్రింది లెవల్‌కు తెలియజేయుట, క్రింది లెవల్ దానిని గ్రహించుట వలన కూడా ప్రక్షాళన కార్యక్రమము జరుగును.

**7) Kindling and Activation :** స్తబ్ధుగా ఉన్న ఫోర్సును ఉత్తేజపరచుటకు ఒక నామమును ఉచ్చరించి దానిని విడదీసి శబ్దము ద్వారా గాని కాంతి రూపముగా గాని బయటకు నెట్టివేయుట అనగా మనము శబ్దములను వినుట, కాంతులను చూచుట మొదలగున్నవి. మన ద్వారా బహిర్గతము అయ్యేటప్పుడు అవి మనకు గ్రాహ్యము అగును.

**8) Evolution and Involution & Involution and Evolution :** ఒక సిస్టమ్ తనలో గల ఫోర్సుల సముదాయమును



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 8

అందులో గల తనది కాని వానిని వదలివేసి తనదైన దానిని తనలోనికి గ్రహించుట. ఇది శ్వాసక్రియకు భిన్నమైనది. శ్వాసక్రియ ఒక సిస్టమ్‌లో జరుగు ప్రక్రియ. Evolution and Involution or Involution and Evolution అనేటువంటిది రెండు సిస్టమ్‌లకు గల ప్రక్రియ. ఇన్‌వాల్యూషన్ & ఎవాల్యూషన్ అనేటువంటిది హయ్యర్ లెవల్ నుండి దాని క్రింది లెవల్‌కు జరుగు ప్రక్రియ. ఎవాల్యూషన్ & ఇన్‌వాల్యూషన్ అనేటువంటిది క్రింది లెవల్ నుండి పై లెవల్‌కు జరుగు ప్రక్రియ. ఈ రెండు ప్రక్రియలు ప్రక్షాళనలో చాలా ముఖ్యమైనటువంటిది. ప్రతి సిస్టమ్‌లో ప్రతి లెవల్‌లో అన్ని గ్రహముల ఫోర్సుల సముదాయము మిళితమై ఉంటుంది. గురు గ్రహ ఫోర్సుల వలన బ్రెడ్ స్ప్రింగ్స్ ఎవాల్యూషన్ జరుగుతుంది. శుక్ర గ్రహ ఫోర్సుల వలన ఎయిర్ వెర్టికల్ సెట్ అప్ స్టార్ట్ ఇన్‌వాల్యూషన్ టు ది నెక్స్ట్ హయ్యర్ లెవల్, ఇన్‌వాల్యూషన్ వలన క్రింది లెవల్‌లోని స్వంత ఎయిర్‌ను పీల్చుకొని నెక్ట్స్ హయ్యర్ లెవల్‌కు ఆ లెవల్‌లోని మెమరీ (స్పెసిఫిక్) వెర్టికల్‌గా నెట్టుట.

పై విషయమును గమనించటము సాధనా సమయమున చేయవలెను. పై విషయములు మన అశ్వస్థతలు కావు. వాటికి ఏ మందులు పనిచేయవు. అవి వర్కింగ్ అయిపోయిన వెంటనే సమసి పోతవి. ఏ కోర్సు నామము చేసేటప్పుడు ఏ ఇబ్బంది వచ్చిందో ఆ ఇబ్బంది ఆ నామము రిపీట్ చేయుట వలన అది తొలగిపోతుంది. రెండు రకముల ప్రాణా రిసీవింగు పద్ధతులు కలవు.

1) హారిజాంటల్ రిసీవింగు, 2) వర్టికల్ రిసీవింగు

**1) హారిజాంటల్ రిసీవింగ్ ప్రాణా :** సిస్టమ్ తన బాహ్యావరణ నుండి రిసీవ్ చేసుకొనుట. సిస్టమ్‌లో బ్యాటరీ, డైనమో, మోటారు మరియు నాడుల ఉత్తేజింపచేయుట వలన ప్రాణా రిసీవింగు జరిగి సిస్టమ్‌ను వర్కింగ్ కండీషన్‌లో ఉంచును. ఈ పై తెల్పిన ఉత్తేజింప బడవలసిన శరీర భాగములు ప్లానెట్టు యొక్క పిష్టన్ వర్కు ఇండివిద్యువల్ యొక్క పిష్టన్ వర్కుల (Synchronisation) సంగ్నత్వము సమతుల్యత్వములపై ఆధారపడి ఉత్తేజపరుపబడును. ఈ విధానం ప్లానెటు మరియు ఇండివిద్యువల్ యొక్క యాక్సెస్‌లు ఒకే రేఖ యందు పడినప్పుడు పూర్తి సామర్థ్యముతో ప్రాణా ప్రవేశం జరిగి ఇండివిద్యువల్ సిస్టమ్‌ను క్రమబద్ధీకరించును. మన ప్రయత్నము వలన మెమరీ స్పీడును పెంచి ఆ స్పీడ్ ఆవరణలోనికి పిష్టన్ వర్కులను తెచ్చినచో అధికముగా హారిజాంటల్ ఫోర్సు సిస్టమ్‌లోనికి వచ్చి చేరును. ఇందువలననే సాధకుడు ఉదయం 6 గంటలకు, సాయంత్రం 6 గంటలకు తన స్పీడ్‌ను పెంచుకొని హారిజాంటల్ ఫోర్స్ అధికముగా పొందుటకు గాను సాధన చేయవలయును.

## మేకాల్ సమావేశములు

### అనంతపురం

మేకాల్ సందర్భంగా మే 29వ తేది ఉదయం జనరల్ ప్రేయరుతో మొదలుకొని రాత్రి గం॥ 8-30 ని॥ల దాకా వివిధ కోర్సులు ప్రాక్టీసు చేయటం జరిగింది. దాదాపు 15 మంది



C.V.V. (July).p65 9 Shreesai Graphics Finals

యోగమిత్రులు పాల్గొన్నారు. సెంటరు నిర్వాహకులు శ్రీ చక్కా రామచంద్రప్పగారు యోగ సాధకుల సౌకర్యార్థమై భోజన వసతి ఏర్పాటు చేసినారు.

**- సి. రామచంద్రప్ప**

### జ్యోతినగర్

మే 30, 31 తేదీలలో జ్యోతినగర్ యోగా సెంటర్‌లో మేకాల్ సమావేశవేములు నిర్వహించినాము. ఉదయ సాయంకాలాల యందు జనరలు ప్రేయరు మెరిడియన్ ప్రేయరుతో పాటుగా ఆరి కోర్సు మొత్తము చేయడము జరిగింది. ఆ తరువాత ఎర్తు మౌల్డింగ్ ప్రిన్సుపుల్స్ కూడా ప్రాక్టీసు చేసినాము. పాల్గొన్న వారందరికి కాఫీ, టిఫిన్, భోజన సదుపాయములు ఉచితముగానే చేయడము జరిగింది.

**- ఎం.రాజారావు**

### పిడుగురాళ్ళ

పిడుగురాళ్ల యోగ స్కూలులో 'మే' 29, 30, 31 తేదీలలో ప్రార్థనా సమావేశములు జరిగినవి. ఈ మూడు రోజులు షుమారు 60 మంది సాధకులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. గుంటూరు, విజయవాడల నుండియేకాక గోదావరిఖని, హైదరాబాదుల నుండి 30 మందికి పైగా యోగ సాధకులు వచ్చారు. జనరల్ ప్రేయరు మెరిడియన్ ప్రేయరుకాక ప్రతిరోజు ఉదయం 8.30 నుండి 10.00 గం॥ వరకు, సాయంత్రం 4 గం॥ నుండి 5.00 గం॥ వరకు, తిరిగి 7.30 గం॥ నుండి 9.00 గం॥ వరకు స్పెషల్ ప్రేయర్స్

జరిగినవి. సాధకులు, మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు, ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్, ప్లానెటరి ఫోర్సెస్, సెవెన్ ఎడ్జస్ట్‌మెంట్స్, మెర్రి లైఫ్ స్టాచూ, 'భూమి' రెక్టిఫికేషన్ కొరకు ప్రత్యేక ప్రార్థనలు, ప్రతి సెషన్ చివర ఆరోగ్య ప్రార్థనలు చేసిరి. స్వతంత్ర భవనములో మాస్టర్ సి.వి.వి.గారి పెద్దసైజు బస్ట్ ఫోటో (34" × 27") అమర్చబడెను. 31వ తేదీ ఉదయం 10.00 గం॥ల తరువాత, యోగమిత్రులు జానపాటి నారాయణమూర్తి గారు, "మన యోగము - కర్మ - ముక్తి" అను విషయమును గురించి సోదాహరణముగా ప్రసంగించిరి. తదనంతరము ఉత్సాహవంతులైన యువ సాధకులు, ఉపన్యాస సారాంశమును గురించి వారితో చర్చ సలిపిరి. 31 తేది సాయంత్రం లోకకళ్యాణము కొరకు సాధకులు 'శాంతి' ప్రార్థనలో పాల్గొనిరి.

సెక్రటరి

**సత్యయోగ సాధక మండలి**

పిడుగురాళ్ల

## గుంటూరు

మేకాల్ 29వ తేది ఉదయం 6 గం॥ నుండి రాత్రి 8-45 గం॥ల వరకు సంస్కృత కళాశాలయందు జయప్రదంగా నిర్వహించాము. "M" కోర్సు 196 నేమ్స్ చేసాము. సాయంత్రం హెల్త్ నేమ్స్, ఎడ్జస్ట్‌మెంట్స్‌తో ముగించాము. సంస్కృత కళాశాల నిర్వాహకులు శ్రీనివాసమూర్తిగారు, మాస్టర్ సి.వి.వి. ఫ్రండ్స్ సొసైటీ, సమన్వయంగా ఉదయం, సాయంత్రం టిఫిన్స్, మధ్యాహ్నం, రాత్రి



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 10

భోజనాలు ఏర్పాటు చేసినాము. ఉదయం 100, సాయంత్రం 130 మంది యోగ సాధకులు పాల్గొన్నారు.

నమస్కారములతో,

**- ఎం.ఎస్.రామమోహనరావు**

## విజయవాడ

**మేకాల్ సందర్భంగా ది. 28-5-2007 జనరల్ ప్రేయరు నుండి ది. 30-5-2007 వరకు సమావేశం జరిగింది.**

ది. 28-5-2007 జి.పి. తరువాత ఉదయం 11-40 వరకు

బుధ రెగ్యులేషన్స్

సా. 6-00 నుండి 6-30 జి.పి.

6-30 నుండి 7-10 బుధ రెగ్యులేషన్సు

రా. 7-30 నుండి 7-40 డార్క్ రెగ్యులేషన్స్

మొత్తం 29, 30 తారీఖులలో పైవిధంగా సమావేశం మాస్టరుగారి దయవలన సాగినది. 40 మంది సాధకులు పాల్గొనినారు.

**- ఎల్. రామారావు**

## యోగమిత్రుడు ఎన్.బి.వి. రామమూర్తి అస్తమయం

కుంభకోణం తరచు వెళ్లే యోగ సాధకులందరకు పరిచితులైన యోగమిత్రులు శ్రీ యన్.బి.వి.రామమూర్తి (నెలిబలరామన్ వేంకటాచలపతి రామమూర్తి)

6-2007 తేదీన శరీరం వదలిపెట్టారు. వీరు కుంభకోణం వాస్తవ్యులు. మాస్టర్ సి.వి.వి.గారి అనంతరము కుంభకోణములో

యోగ స్కూలు నిర్వహించిన మీడియం, మాస్టర్ యన్.ఆర్.బి.వి.గారి దత్త పుత్రులు. దాదాపు అరవై సంవత్సరములు పైగా యోగ సాధన చేసినవారు. యోగ థియరి విస్తృతంగా చదివి అర్థం చేసికొనిన బహుకొద్దిమందిలో ఒకరు. తండ్రిగారితో మాస్టర్ గారింటికి తరచు వెళ్లి వస్తుండటం వల్ల, మదర్ వెంకమ్మ గారితో బాగా పరిచయ మున్నవారు. “మాస్టర్ సి.వి.వి., మాస్టర్ & మాస్టర్ యన్.ఆర్.బి.వి.” మరియు ; ఫస్ట్ యాటమ్స్ ఫైనల్ ఎటెంప్ట్” అను రెండు పుస్తకములు వీరు రచించిరి. సామాన్యముగా సాధకులకు తెలియటానికి అవకాశము లేని అనేక విషయాలను, (మాస్టర్ సి.వి.వి. గారిని గురించి, మాస్టర్ యన్.ఆర్.బి.వి. గారిని గురించి మీడియము మహదేవ అయ్యర్ గారిని గురించి) ఈ పుస్తకములలో తెలియచేశారు. ఎంత యోగసాధన చేసిననేమి, ఎన్ని యోగానుభవములున్ననేమి మానవులకుండే కొన్ని బలహీనతలను వీరు వదలలేకపోయారు. యోగ స్కూలులో స్వయముగా కాన్ఫరెన్సులు మే, డిశంబరు, ఆగస్టు నెలలలో నిర్వహించెడివారు. యోగాలయ మిత్ర సంఘముతో విబేధించి, తన తండ్రి గారు నిర్వహించిన యోగ స్కూలు నిర్వహణ బాధ్యతలు సంపూర్ణముగా తనకు సంక్రమించినవనే అభిప్రాయముతో కొన వరకు న్యాయస్థానములలో పోరాటము సాగించారు. బహు శా ట్రిక్ యాక్టివిటి లేక ‘మాయా’ ప్రభావము అంటే ఇదేనేమో!

పరలోక గతులైన వీరి ఆత్మకు మాస్టర్ గారి ఆశీస్సులు లభించుగాక!

**– ఆర్. కృష్ణమూర్తి**



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 11

## సత్యయోగ సాధనలో శ్రీ నాగలింగం శివకుమార్ షష్ఠిపూర్తి

సత్యయోగ సాధక మండలి, తెనాలిలో ప్రతి మూడవ ఆదివారము ది.15-7-2007 న జరుగు సమావేశము డా॥ శివకుమార్ ఆధ్వర్యములో జరిగినది.

జనరలు ప్రార్ధనానంతరం, శ్రీ శివకుమార్ తమ యోగ సాధన, 60 వత్సరములు పూర్తి అయిన సందర్భముగా, తమ యోగ సాధనానుభవములను విశదీకరించిరి.

1947లో తమ దత్త తండ్రిగారు, శ్రీ నాగలింగం వేంకటేశ్వర శాస్త్రి ఎమ్.ఎన్. మీడియం. శ్రీయుతులు, బ్రహ్మాండం కుటుంబరావు, బసవ శేషగిరి, సహా సాధకులు, తమను మాస్టరు సి.వి.వి.వారి సత్య యోగములో ఇనీషియేటు చేసి ప్రవేశ పెట్టారని ఆనాటి నుండి తన 17వ ఏటనే, తన విద్యార్థి దశలోనే, నియమముగా సాధన చేయుట జరిగినదనిరి.

ప్రారంభములో తనకు యోగ సాధనలో ఆసనములు, దాదాపు అరగంట వేయుట జరిగేదని ఆ విషయము నాయన గారికి తెలుపగా, గత జన్మలో యోగాసనములు వేయు సాధన నిమగ్నుడయి వుంటావని, క్రమముగా వర్కింగు మామూలుగా జరుగగలదనిరి.

తదుపరి సాధనలో శారీరక చలనములు ‘ఎలక్ట్రిక్ షాక్’ వంటి స్పందనలు జరిగి, భయభ్రాంతిని కలుగజేసేవని, ఆ కారణముగా యోగ సమావేశములకు గాని, మందిలో ప్రార్థనలో పాల్గొనుటకు భయపడి, వంటరిగా సాధన జేయుట జరిగేదనిరి.

1965లో శ్రీ కారసాల కోటయ్య ఎమ్.ఎన్.గారి మీడియము, ఎమ్.ఎన్. గృహములో సన్నిహితులుగా వుండేవారని, వారు పక్క గ్రామీయులగుట వలన తరచూ మా గృహమునకు వచ్చి, ప్రార్థనలలో నాయన గారితో కలసి చేసేవారు. శ్రీ కోటయ్య గారికి నా యోగా వర్కింగును వివరించగా, వారు తనకు ఎమ్.ఎన్.గారు వారి చివరి సమావేశములో "ప్రార్థన ప్రారంభములో శరీరముపై ఫుల్ సింబలు వేసుకొని, తదుపరి ప్రార్థన చేయమన్నారని', ఆనాటి నుండి తాను వారి ఆదేశమును పాటిస్తున్నానని, తనకు అబ్సర్‌వేషన్ మినహా ఏమి శారీరక వత్తిడులు లేవని నన్ను కూడా ఆ విధమును పాటించి సాధన జేయమన్నారనిరి.

ఆనాటి నుండి 'ఫుల్ సింబలు' అనుసరించి సాధన జేయగా వర్కింగు ప్రశాంతముగా సాగుతున్నదనిరి.

ఎమ్.ఎన్.గారి కుమారులు శ్రీ దాసుగారి ఆధ్వర్యంలో గోవాడలో యోగ సమావేశము జరుపగా, ఆ సమావేశమునకు, శ్రీ కొత్త రామకోటయ్య, శ్రీ వీరమాచనేని సంగమేశ్వరరావు, నిడుబ్రోలు శ్రీ వెంకటసుబ్బయ్య తదితర సీనియరు సాధకులు వచ్చారనిరి.

తాను సమీపములో, సీనియరు సాధకులు యోగ సమావేశము నిర్వహించుట జరుగుతున్నదన్న భావముతో ఆ సమావేశముఉనకు వెళ్ళి శ్రీ కోటయ్య గారి దగ్గర ఆసీనులైతిననిరి.

సమావేశములో ప్రార్థనను ప్రారంభించగనే, తనలో విపరీతమైన వర్కింగు ప్రారంభమై ఏదో జరుగుతుందన్న భయం ఆవరించగా



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 12

వెంటనే రెండు చేతులు కలిపి నమస్కారము చేయగా ఆ వర్కింగు ఆగిపోయిన తరువాత తేరుకొంటిననిరి.

ఈ విషయము శ్రీ కోటయ్య గారికి తెలుపగా, తాను జేయు జనరలు ప్రార్థన మాత్రమే చేసుకొనమని, సమావేశములో జరుగు కోర్సులు చేయవద్దనినట్లు తెలిపిరి.

ఆనాటి నుండి తాను జనరలు ప్రేయరు. మాత్రమే సాధన చేస్తున్నానని, అబ్జర్వేషన్ తన శారీరక చలనములపై, శరీరములో జరుగు వర్కింగు పైననే ఉండేదని, తదితర ఆధ్యాత్మిక విషయముల పైన గాని, గ్రంథములపై ఆసక్తి గాని ఆలోచనలు వుండేవి గాదనిరి. ఈ మానసిక సౌలభ్యం వలననేమో, 'అబ్జర్వేషన్' ప్రశాంతముగా నడచుట వలన, హైయరు భూమికల ఏక్టివిటీ విషయాలు గ్రహించుటకు అవకాశం కల్గినదని, మాస్టరు సి.వి.వి. వారి ఆదేశములు, సూచనలు అందుకొనుటకు సౌలభ్యం ఏర్పడినదన్నారు.

సాధకులు ఫుల్ సింబలు ఊహాచిత్రముగా శరీరముపై వేసుకొని, ప్రార్థనా క్రమమును పాటిస్తూ, శారీరక వర్కింగు విధానమును అబ్జర్వేషన్ చేస్తూ, సాధనలో నిమగ్నులైన మాస్టరు గారి అనుగ్రహ పాత్రులగుదురనిరి.

శ్రీ బి.కృష్ణారావు, శ్రీ భాస్కరరావు, శ్రీ మస్తానురావు తదితర సాధకులు ప్రసంగించారు. తదుపరి స్వీట్సు, అల్పాహార తేనీటి విందుతో సభ ముగిసినది.

ఇట్లు

సత్యయోగ సాధక మండలి, తెనాలి.

ఆర్గనైజరు : ఎం.భాస్కరరావు

## "M" COURSE PRACTICE AT ANANTAPURAM CENTRE

As per previous Programme, M Course was conducted at Anantapuram Centre on 14th and 15th July 2007 and more than 25 members took part on both days. Mr. C.S.Jaikumar, Bangalore, Mr.Aswatha Narayana from Bangalore, Viswanath and Family, Atmakur, Chakka Thumma Chetty, Mrs. Suseelamma, Teacher Adinarayana from Kalyanadurg, M. Maruthiraj, R.Errisamy from Cherlapalli also participated in the practice on both days. Morning Tiffin and Midday Meals was arrange by Mr. Ramachandrappa at the Centre.

Preliminary courses from Merchery to T Course was practiced for one hour before starting M Course and the entire M course was completed before 1 p.m. on 15th July in 40 sessions of 15 minutes giving a rest of 15 minutes after every 45 minutes. Sadhakas felt very heavy working in their bodies and were very happy.

On Monday Mr. Jaikumar and Shanmugam went to Hindupur along with C.Ramachandra on



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 13

invitation from V.Vedamurthy and M.Srinivas and Meridian practice was done at the residence of Mr.K.Gopala Krishna Rao an ardent member of our Yoga and after sumptuous lunch there Jaikumar left for Bangalore.

Mr. C. Ramachandra and Shanmugam then left for Dharmavaram and Evening Practice was done at the residence of Kalavala Nagaraj nearly 15 members were there along with W.Dwaraknath who lead the prayer. Then Mr. Ramachandrappa and Shanmugam returned to Anantapur after taking Tiffin at the residence of Mr. Nagraj.

Sadhakas were happy that Mr. Shanmugam and C.Ramachandrappa had visited their places after many years. May Master Bless us all.

- A. Shanmugam

## M.T.A. LETTERS

Kumbakonam.

11-12-10.

Master of F, Society,

The cause of your medium's confusion,

when you put her in trance, some of her ideas let her to lose her strain of link to detach at once, on account of the disturbance of your's family's discussions, to say that she is always going with her own mode without taking or doing any action in the house, even though the others have not attained to it. Such being the case, I don't understand the absurd principles, which are posted nuisance in your house, in the matter of abusing one person or two or more persons in the crowd of so many. I even, too, wonder to see your persons of your family, who are always talking unnecessarily even for the picknick that is why, the vile of the majority thoughts brought them to that stage. When considering all your circumstances, I have no way better, than this lenience to suppress them all on a sudden, I know well, but perhaps for your sake I am seeing as a glance view. The training in this subject, I have given to the female itself, on account of, understanding all your informations, for which, I deemed this best to suppress them in this mode. From this statement I have given her specially for the females' sake, you may also guess from my proposal. Further, I note, these following opinions to your memory, for turning out mediums, like this. As other mediums' and pupil are put up in other lines however, for which



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 14

this medium should be practising in this manner, until the period is over i.e., to finish off that line. For all informations will be advised yourself for the trance works which can be turned out by her.

However, for other matters, you have got mediums' to select according to the formulae.

The training of medium at the time of going to trance.

This is a subject which should be well looked before you bid them to go to trance. There should be no kind of idea to the medium, who is going to select for this purpose; At that time, there should be no idea except your informations which you are going to advise them. If there be anything settle the matters first and then do work.

Ask them also, no thoughts should they bring for discussion, when in doing that facts. This kind of confusions and also I may permit them to wake up. That is why this medium woke up from the trance, except this nothing more requires for this case.

Further, I grant you, that it is better of leaving yourself to appoint time for discussions something more to give lenience to the Mediums' to talk.

As for the special quotation asked for, for their information through pupil, I am glad for one of the medium's anxious mode in this line of working for developments, I advise both, that the concerned case has been forwarded to the Master of F, Society and the matter too will be advised through the channel itself.

So, the Master of F, Society is hereby advised to dispose of this.

M.T.A.

................

Even though, I am in practise, however I shall give lenience to that, this world for special intention of asking me, for the said forth fact in the overleaf, to mention the person, for which, I am glad, that the matter itself gives hints, that the medium who asked the pupil to refer, for information of concerned medium's development in the mode of his practise i.e. V.R.case.

For this opportunity to give the answer, from me, that matter stood as upright mode without settling the fact.

As indeed, the development in his system is going on calmly, as per his idea, so, the same may be disposed of, by the Masters' himself. And the



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 15

quotation too in his heart, for which, the Master is advised to attend to his son's unhealth.

M.T.A.

...............

Kumbakonam

11-12-10.

10-40 P.M.

Master of F, Society,

Even though, I picked out the information from the viewed thoughts, which I have at ready given to you, through one of your medium's however, I suggest for the precaution through which, you acted in this portion to refer to me, for the information quoted to me, for your convenience to direct all your mediums' through my consideration, views to quote as per, special views to suggest the facts for your determination of working according to my plan, for which, I appreciate you now for this, as it being the past, given as orally, and as such I am glad to give you the instruction for your information to remember in each and every case this plan of approved instructions for your necessities to work in this mode. The plan of working in the case, if the case be attended to.

Accorded to the note of your information, I suggest the formulae, which you are adopting to stop the soul, when the soul be attending to go to another cage, with an intuition to suit in another body, to fulfil the opinion arranged itself, for which I have rendered your own thoughts to suggest yourself, that the suit of the cage can also be fitted in the same with an authoritative tone, as that the same should be so fitted giving suits to carry out the business better than it were acting. If you so do the contract of working in soul departments giving a declaratory proof of approved authority of mine, It will act as per suggestions stated in the querry, giving seven oaths, promise from them through me. If you put such an condemning thoughts pass vigorous movements to the atonce touch by chance, considering the rate of movements to the souls of lowers belowing to the mental it will act atonce.



C.V.V. (July).p65 Shreesai Graphics Finals 16

## 2007 సాధారణ సభ్యులు (నెం.2 తరువాత)

1. శ్రీ పి. శ్రీనివాస్, గుంటూరు
2. శ్రీమతి జి. విజయలక్ష్మి, తిరుపతి
3. శ్రీ ఎ. హనుమంతరావు, రాజమండ్రి
4. శ్రీ పి. భావన్నారాయణ, ఖమ్మం
5. శ్రీ ఎం. నిరంజన్, సికింద్రాబాద్
6. శ్రీ కె. నరసింహాచారి, సికింద్రాబాద్
7. శ్రీ ఎం. పరాంకుశాచారి, సికింద్రాబాద్
8. శ్రీ ఎం.వి.రమణస్వామి, సికింద్రాబాద్
9. శ్రీ దామోదరస్వామి, మేడ్చల్
10. శ్రీ కె.ఎస్.శాస్త్రి, చెన్నై
11. శ్రీ వై.కె. బ్రహ్మానందం, హైదరాబాద్
12. శ్రీ షేక్ రహీం, మాచర్ల
13. శ్రీ బి. విశ్వనాథ్, ఆత్మకూరు
14. శ్రీ ఎ.అప్పిరెడ్డి, అనంతపురం
15. శ్రీ కె. సుబ్బారెడ్డి, నంద్యాల
16. శ్రీమతి ఆర్.మహాలక్ష్మమ్మ, పిడుగురాళ్ళ
17. శ్రీ టి. వాసుదేవరావు, హైదరాబాద్